# మనిషి నీడ

డా॥ పి.వి. రమణ

రైలు వచ్చే సూచనగా గంట మోగింది. స్తబ్దంగా కూర్చున్న వాళ్ళల్లో, ముచ్చట్లలో మునిగిన వాళ్ళల్లో, ఆకలి గోలను ఉపశమింపజేయటానికై క్యాంటిన్ చుట్టూ చేరిన వాళ్ళల్లో కదలిక. చైతన్యం, ఆరాటం, ఎదురుచూపుల తహతహ.

ఫస్ట్‌క్లాస్ వెయిటింగ్ రూంలో నుండి బయట కొచ్చాడు మధుమూర్తి. అప్పటి వరకూ చదువుతూన్న లేఖను మడిచి జేబులో పెట్టుకొన్నాడు. ప్లాట్‌ఫారం నలుమూలలా జనం. త్రోసుకుంటూ, తప్పుకొంటూ ఉరుకులు, పరుగులు. ఈ జీవిత సుదీర్ఘ యాత్రలో ఈ ప్లాట్‌ఫారం ఓ చిన్న మజిలీ కేంద్రం జీవిత చరమగమ్యం ఇది కాకపోయినా, వేరు వేరు ప్రయాణీకులు ఇక్కడ దిగిపోవాలన్నట్లు తెలియజెప్పే సంకేత కేంద్రం. రైలు స్టేషన్‌లో కొచ్చి ఆగింది. జనంలో త్రోపులాట; త్రొక్కిసలాట. అందరూ ఒక్కసారిగా రైలులోకి దూరిపోవాలన్నంత ఆరాటం.

రైలులో నుండి దిగుతున్న ప్రొఫెసర్ పార్వతీశం గారిని దూరం నుండే గుర్తించాడు మధుమూర్తి ఆ వేపుగా కదిలాడు.

"మార్నింగ్ సర్"

పరిచితమైన కంఠం విని తలెత్తి చూశారు పార్వతీశంగారు ఆయనలో అలజడి. తడబాటు. అనుకోకుండా అకస్మాత్తుగా అక్కడ మధుమూర్తిని చూడటంతో కొంత రిలీఫ్ కన్పించినా, అంతకుమించిన కంగారు తన్నుకొస్తున్న గిల్టీ కాన్షస్ ఛాయల్ని ముఖంపై కన్పించకుండా చేయాలన్న తాపత్రయం.

"ప్రయాణం బాగా జరిగిందా సర్" మధుమూర్తి ప్రశ్నించాడు.

"ఆఁ ఆ; బాగున్నావా మూర్తీ?" పార్వతీశం గారి స్వరం వణికింది.

"మీ దయవల్ల"

పార్వతీశంగారి చూపులు నేల కంటుకుపోయాయి. ఆయనలో ఘర్షణ నరాల్లో రాపిడి పాదాలనుండి పైకి చిమ్ముకొచ్చిన వెచ్చటి నెత్తురు తీవ్రత ఆయన ముఖంలో "మీ దయవల్ల" అన్న మధుమూర్తి సమాధానం సాధారణంగానే ఉన్నా, ఆయనకు జీర్ణం కానంత అవస్థను కలిగించింది.

"విచిత్రంగా ఉందే; నీవు ఇక్కడ కలవటం"

"మిమ్మల్ని రిసీవ్ చేసికోటానికే వచ్చాను"

"నే వస్తున్నట్లు నీకుతెల్సా?" పార్వతీశం గారి పలుకుల్లో చిరుశంకలు. మధుమూర్తి పెదాలపై మందస్మితంతో కూడిన వెలుగు మధుమూర్తి దారిదీయగా అనుసరించారు పార్వతీశం గారు స్టేషన్‌బయట పార్క్ చేయబడిన కారు వెనక డోరు తెరచి పట్టుకొన్నాడు మధుమూర్తి పార్వతీశం గారిని ఆహ్వానిస్తూ. పార్వతీశంగారు వెనకసీటులో కూర్చున్నారు మధుమూర్తి చేతిలో స్టీరింగ్. జడత్వంనుండి చైతన్యంలోకి వచ్చిన కారు.

ప్రొఫెసర్ పార్వతీశంగారి అంతరికద్వారాలు తెర్చుకొన్నాయి. మధుమూర్తి స్టేషన్‌లో తన్ను రిసీవ్ చేసుకోవటమేగాదు, తనపట్ల అదే ప్రత్యేక గౌరవం చూపటం, ఇంకా భయభక్తులు ప్రదర్శించటం ఆయనకు ఆశ్చర్యంగా ఉంది; మింగుడు కానట్లూ ఉంది.

"చెప్పావు కాదు; ప్రత్యేకించి నా కొఱకేనా? లేక వేరే పనిమీద స్టేషన్‌కు వచ్చావా మూర్తీ?" ఏదో రహస్యం తెలుసుకోవాలన్న ఆత్రుత.

"ముందు మీరు రిలాక్స్ గండి సర్. నా క్వార్టర్స్‌కు చేరి విషయాలన్నీ మాట్లాడుకొందాం" సాదరంగా అన్నాడు మధుమూర్తి.

"అంటే...తను వచ్చింది మూర్తి కొఱకే నన్న విషయం అతనికి స్పష్టపడిందన్న మాట! ఇదెట్లా సాధ్యం? సాధ్యపడినా మూర్తి స్వయంగా పనిగట్టుకొని స్టేషన్‌కి రావటం..." పార్వతీశం గారికి అనూహ్యంగా ఉంది. గురుశిష్యుల పవిత్రమైన అనుబంధంలో ఎన్ని తాదాత్మ్యకాంతులు! ఎన్ని ఆత్మీయతా స్పర్శలు! పార్వతీశంగారిలోని ప్రలోభ భావాల్ని తుడిచివేస్తున్న ఆర్ద్రతానుభూతుల పరామర్శ సీటు వెనుకకు వాలి కళ్ళు మూసుకున్నారు పార్వతీశంగారు మూసుకొన్న ఆ కళ్ళలో లోతుల్లో కమిలిన క్రీనీడల్ని, ఆయన గుండెచుట్టూ కమ్ముకుపోతున్న సమాధి శూన్యాన్ని, నిభాయించుకోలేక ఆయన ముఖం కమిలిపోయింది

"ఎంత జర్నీ ఉంటుందంటావ్ మూర్తీ?"

"జస్ట్ ట్వంటీ మినిట్స్ సర్"

మరికొంత విశ్రాంతి అన్నట్లుగా సీటుకు మరింత జేరగిలబడ్డారు పార్వతీశంగారు. మధుమూర్తిలోనూ గత స్మృతుల తాలూకు సందడి; గడ్డకట్టిన గత ఆత్మీయతా ముద్రలన్నీ, తిరిగి ప్రాణం నింపుకొని ఆకృతులు ధరించి కళ్ళముందు మెరుపులు మెరుపులుగా; అప్రయత్నంగా అతని మనోఫలకం మీద జ్యోతి వ్రాసిన ఉత్తరం...ఆ ఉత్తరంలోని ఊపిరి సవ్వడలు, ఆశల వెలుగులు ఆ ఉత్తరంలోని ప్రతి అక్షరం మళ్ళీ మధుమూర్తి కళ్ళముందు గీసిన చిత్రంలాగా ప్రత్యక్షమైంది,

"డియర్ మధూ...

ఈ నా లేఖ నీకు ఆశ్చర్యం, లేదా ఆగ్రహం కల్గిస్తుందేమో; నిన్ను ఎట్లా సంబోధించాలో తెలియక కొన్ని క్షణాలు తన్నుకులాడిపోయాను. ఇప్పుడు నీవు ఉన్న ఉన్నత పొజిషన్‌ను బట్టి 'మీరు' అన్న గౌరవపదంతో పరామర్శ చేయాలి; కాని. నాలుగు సంవత్సరాలు చదువు రిసెర్చి మనమధ్య కలిపిన అనుబంధం 'నిన్ను' అని

**తన డిపార్ట్‌మెంట్‌లో ఒక లెక్చరర్ పోస్టు కొత్తగా శాంక్షనైంది. ఆ ఉద్యోగం తన కూతురు 'జ్యోతి'కే ఇప్పించేందుకు తను వేసిన పథకాలు, పడ్డపాట్లు! ఆ ఉద్యోగం కొఱకు మూర్తి గూడా అప్లై చేశాడు.**

సంబోధన చేయమని వత్తిడి పెట్టింది పొరపాటైతే మన్నించు మనసారా

మధూ; రాగమాధురుల సామ్రాజ్యంతోనే జీవితమంతా గడిచిపోదని, జీవన సితారా అన్నివేళలా అమృతనాదాల్నే శ్రుతికూర్చుకోదనీ తెల్సుకొన్నాను చేతులు కాలేంత లేటుగా. ఆ రాగమాధురులు ఇంకిపోతాయి ఆ సితారా శ్రుతులు ఆగిపోతాయి పోనీలే మధూ; అదృష్టమంటారు చూశావ్; అది కొందరినే కనికరిస్తుంది. కొందరి పట్ల కన్నెర్ర జేస్తుంది. కొన్ని గుండెలు వేగి నిట్టూర్పులతో కొట్టుకులాడుతుంటే ఆ అదృష్టానికి సరదా. ఒక్కోసారి భగవంతుడు, అహం... కాదు మనం. సారీ...మనం అంటే, ఇక్కడ నేనొక్కతినే... అరచేతి దాకా వచ్చిన అదృష్టాన్ని అవతలకు నెట్టి, ఆపై దాని విలువ, ఫలితం తెల్సుకొని విలపిస్తాం. సారీ; ఏదో పిచ్చి రాతలు రాస్తూ 'మిమ్మల్ని'... అహం... 'నిన్ను' విసిగిస్తున్నాను స్టీరింగ్ కంట్రోలు చేస్తున్న మధుమూర్తి గుండె లోయల్లో నుండి పురివిప్పుకొస్తున్న స్పందనలు" ఉత్తరాల్లోనూ ఆ త్రుళ్ళిపాటె; ఆ చపలత్వమే. జ్యోతిలో మార్పేమీలేదు" తనకు తాను చెప్పుకొన్నట్లుగా మధుమూర్తి అతని కళ్ళముందు రూపంతాని రూపంలో జ్యోతి ఆమె చెక్కిన అంతరంగ అక్షరాలు?

"నాన్న బయలుదేరి నీ దగ్గరకు వస్తున్నారు ఫలానా రోజున, ఫలానా బండికి. ఆశ్చర్యపోవద్దు క్రిందటివారం మా తమ్ముడు అక్కడ ఇంటర్వ్యూకు వచ్చాడు. ఆ పరిశోధనా కేంద్రానికి డైరెక్టర్‌గా నీవే ఉన్నావనీ, ఇంటర్వ్యూ ఫలితాలన్నీ నీ చేతిలోనే ఉంటాయని వాడిద్వారా నాన్న తెల్సుకొన్నారు. ఇంకేం; నాన్న సంగతి నీకు తెలియందికాదుగా; ఒక యూనివర్శిటీ ప్రొఫెసర్ హోదాలో నాన్న ఉన్నా, ఆయన ఆలోచనలు, ఆరాటాలు ఆయన స్థాయికి ఎంతో అట్టడుగున ఉన్నాయి. పూర్ డాడీ; ఆయన జీవితం ఈ ముష్టి స్వార్థంలోనే ముగిసిపోతుందేమో అన్న ఆలోచన వచ్చినపుడు భయం వేస్తుంది.

ప్రియతమా! వింతగా పిల్చినట్లు నీకు అనిపించినా, అగ్నిశిఖలా రగులుకుపోయిన నా మనసుకు మంచిగంధం పూతపూసినట్లున్న చల్లని అనుభూతి దిగుళ్ళతో పగుళ్ళువారిన నా గుండెపై పన్నీటివాన కురిసినట్లు... ఏమిటో... చెప్పలేనంత తృప్తిగా ఉంది. నిన్ను ఇట్లా 'ప్రియతమా' అంటుంటె; నీ దృష్టిలో ఇది వంచన కావచ్చు. లోకం దృష్టిలో అపరాధం కావచ్చు, నేరం కావచ్చు. ఇంతెందుకు? నా ప్రాణం ఇంకా మిగిలి ఉంది నీ స్మృతులతోనే, నా ఆశల్లో, శ్వాసల్లో నీ చల్లని రూపమే. నీ అనురాగ పరిమళాల ప్రసారమే. ఏమిటో; ఈ పిచ్చిది; గూడు చెదిరి. గుండెపగిలి ఏవేవో కలవరిస్తున్నది. శ్రావణమేఘంలా గర్జిస్తున్న గతం, నీ ప్రతిమాటా, కదలికా నాలో నిండి ప్రవహించినప్పుడు ప్రశ్నార్థకంగా చూస్తుంది. గర్జనను ఆపి తానే ఓదార్పు చూపుతుంది. ఇంకా ఎట్లా బొమ్మ గట్టి చూపేది ప్రియతమా, మనసు పొరలలో నుండి చిమ్ముకొస్తున్న ఆ మాధుర్యాన్ని"



"మిస్టర్ మూర్తీ" గట్టిగా శ్వాస పీలుస్తున్నట్లుగా ఎదర రొమ్మును పైకి ఉబ్బిస్తూ పిలిచారు పార్వతీశంగారు.

"సర్"

"ఈ జాబ్ బాగుందా?"

"లోడైతే ఏం కనిపించటం లేదు సర్"

పార్వతీశంగారు నవ్వారు ఆ నవ్వులో సహజమైన ప్రాణం లేదు. మూర్తిలో ఆ 'సెన్స్ ఆఫ్ ఆనర్' పోనందుకు ఆయనకు ఆనందం కల్గింది.

కారు జోరు కాస్త అధికమైంది. ఆలోచనలతో మనసులో చిక్కుముడులు పడుతున్నా మధుమూర్తి ముఖం ప్రసన్నంగానే ఉంది. ఎండ కక్కుతున్న ఆవిరిలాంటి వేడిని మోసుకుంటూ గాలి దూసుకువస్తోంది. సైడ్ విండోస్ అద్దాలను కొద్దిగా పైకెత్తారు పార్వతీశంగారు. కారు వేగంగా పోతున్నా కాలం స్తంభించినట్లు, క్షణాలు యుగాలుగా గడుస్తున్నట్లు ఉందాయనకు. ఆలోచనల ఆటుపోటుల్లో ఆయన మనసు అలసిఉంది. తెలియని ఏదో దిగులు తీగెలు తీగెలుగా గుండె చుట్టూ అల్లుకుపోతూంది.

అధునాతనంగా, ప్రత్యేక తరహాలో కట్టిన ఓ బిల్డింగ్ ముందాగింది కారు. డోర్ తీసికొని

ముందు మధుమూర్తిగారు [illegible] ప్రొఫెసర్ పార్వతీశం గారుకూడా దగ్గ తెరు[illegible] దిగారు.

"నేను తీసే వాణ్ణిగా సర్"

"ఎందుకోయి నీకు శ్రమ అలవాటేగా నాకు" నిలబడే, ఆ భవనం నలువైపులా తేరిపార జూశారు పార్వతీశంగారు.

"పర్మినెంట్‌గా శాంక్షన్ చేశారా ఈ బిల్డింగ్"

అవునన్నట్లుగా తలూపాడు మధుమూర్తి పార్వతీశంగారు మరేం మాట్లాడాలో మనసుకు తట్టక మౌనం వహించారు. అయితే మనసును సలిపటి పెట్టే ఘర్షణ, నరాల్ని తొలిచివేసే అశాంతి హోరు ఆయన్నుంచి దూరంకాలే "అదృష్టవంతుణ్ణి అడ్డుకోగల శక్తి ఆ భగవంతుడికి సైతం లేదేమో !" మధుమూర్తిని దృష్టిలో పెట్టుకొని తనకు తాను చెప్పుకున్నట్లుగా అనుకొన్నారు పార్వతీశంగారు

"లోపలకు రండి సర్" క్రిందిమెట్టు పైనుండి ఆహ్వానించాడు మధుమూర్తి పార్వతీశంగారు భవనం లోపలకి అడుగుపెట్టారు. మధుమూర్తి అభ్యర్థనతో స్నానం, భోజనం ముగించి, తనకై ప్రత్యేకించిన గదిలోకి వచ్చారు పార్వతీశంగారు.

"సర్, మీరు రెస్టు తీసికోండి ప్రశాంతంగా."

మధుమూర్తి కళ్ళలో అదే ఆరాధన :

"అది సరేనోయి నీతో ఒక ముక్క చెప్పి వీలైతే ఈ రాత్రికే ప్రయాణమవుదామని"

"అదేమిటి సార్, వచ్చి గంట కాలేదు. అప్పుడే ప్రయాణం గూర్చి ఆలోచనలు.నో నో. ఈరోజు మీరిక్కడ ఉండాల్సిందే. సాయంత్రం మా స్టాఫ్ నంతా పరిచయం చేస్తాను అర్థింపుగానే అన్నా ఆ కంఠంలో పార్వతీశం గారిని కట్టిపడ వేసే ఆత్మీయత, స్పష్టత

పాలిపోయిన నవ్వుతో మధుమూర్తిని చూస్తుండిపోయారు పార్వతీశంగారు

"అవునోయి. ఈ ఒంటరితనం ఇంకెంతకాలం? జీవితంలో అన్నీ అమర్చుకున్నావ్ ఇహ పెండ్లి చేసుకోరాదూ"

ఒక్క క్షణం సాలోచనగా పార్వతీశంగారి వైపు చూశాడు మధుమూర్తి

"టైం రావాలిగా సార్ దేనికైనా. ఇప్పుడు నా బాధ్యతలన్నీ తీరిపోయినై. వివాహం గూర్చి నా అభ్యంతరం ఏం లేదు" చిరునవ్వుతో అన్నాడు మధుమూర్తి

తిరిగి సంభాషణ ఎట్లా పొడిగించాలో పాలుపోలేదు పార్వతీశంగారికి మధుమూర్తి అన్నాడు.


"సర్, నేను ఆఫీసు దాకావెళ్ళి ఒక రెండు గంటల్లో వస్తాను మీకభ్యంతరం లేకపోతే "

"వెళ్ళిరా మూర్తి. కొంచెం కునుకు తీస్తాను"

మధుమూర్తి బయటకు నడిచాడు

పార్వతీశంగారు కళ్ళు మూసుకొని పడుకోనైతే పడుకున్నారు గాని. మనసులో మథన సుళ్ళు తిప్పుతూనే ఉంది. అంతరాళ్ళలో క్షోభ. ఉపశమించని వేదన మధుమూర్తిలో ఆయనకు రెండు రూపాలు కన్పిస్తున్నాయి. ఒకటి తన్ను ఆరాధించే మూర్తి. రెండు ఎప్పుడు భళ్ళుమం

బోరు -శోభ






## నేనంటే ?

ఓసారి శ్రీరామచంద్రుడికి గొప్ప సందేహం కలిగింది. సందేహ నివృత్తి కోసం అర్ధరాత్రి పూట వశిష్టాశ్రమానికి బయలుదేరాడు.

"స్వామీ ! తలుపు తెరవండి" పిలిచాడు శ్రీరాముడు.

"ఎవరు తలుపుతట్టేది అన్నాడు వశిష్ఠుడు.

"నేనే స్వామీ..." అన్నాడు శ్రీరాముడు.

"నేనంటే ? అడిగాడు వశిష్టుడు.

"అది తెల్సుకుందామనే వచ్చాను స్వామీ" అన్నాడు శ్రీరాముడు.

-టి. నాగరాజు (అనంతపురం)

టుందో తెలియని అగ్ని పర్వతం. ఈ రెండో దానికి సృష్టికర్త తనే అన్న ఆలోచన పార్వతీశంగారిని కుళ్ళ బెడుతున్నది. అసలు తను వచ్చిన విషయం మూర్తితో చెప్పగలిగే నైతిక శక్తి, గుండె దిటవు తనకేర్పడటం లేదు. మామూలుగా తన రాక గూర్చి మూర్తితో ప్రస్తావించాలన్నా పంచేంద్రియాలూ తనతో సహకరించటం లేదు. ఆలోపం తనకు తెల్సు: అందుకు కారణాలు తెల్సు. పార్వతీశంగారి మెదడులో తైలం మరగించి పోసిన వ్యధ. తన వృత్తిపై, తనపై జుగుప్స, ఏవగింపు కలిగింది. ఆయన మనోనేత్రం మీద తన సంకుచితత్వం, అమానుషత్వాల నీడలతో నిండిన దృశ్యాల తారట్లాట.

లోకాని కంతటికీ విజ్ఞాన కాంతుల్ని వెదజల్లే మేధావుల్ని తయారుజేసే విశ్వవిద్యాలయమది. అందులో తానొక ప్రొఫెసర్ అంటే. ఆచార్యుడు తన విజ్ఞానార్జన, ఆచరణ, నడవడి వేలాది మంది విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండాలి. రాగద్వేష రహితమైన స్వచ్ఛమైన జీవితంలో భావితరాలకు ఉత్తేజితం కల్గించగలగాలి తాను అట్లా వ్యవహరించాడా తాను నో; సిలువెల్లానిండిన స్వార్థం, ఆశ్రిత,పాక్షిక దృష్టి తనలో పేరుకుపోయింది. ఏ అర్హత. తెలివితేటలూ లేని ఎంతమంది విద్యార్థులను, తను ఉన్నత శ్రేణి వరకే కాదు. గోల్డ్ మెడల్సు వరకూ నెట్టుకుపోలేదు ? ప్రతిభ ప్రజ్ఞ సంస్కారం, పరిజ్ఞానం ఉన్న మరెంత మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తాను చక్రం అడ్డు వేయలేదు ? పార్వతీశంగారి కణతలు పగిలిపోతాయా అన్నంతగా ఉబ్బిపోయినై ఆయన



## గాడిదలు

"మొన్న మీ సభలో గందరగోళం జరిగింది ఏమిటి?" అడిగాడు రామారావు అప్పలసామిని.

"అవునండీ, నా మాట వినేవాడేలేడు అందరూ వెధవలు గాడిదలు..."

"అందుకేనా మీరు వినండి అన్నలారా... తమ్ములారా...... అంటున్నారు" అన్నాడు రామారావు.

-ఎమ్. ఎమ్. ఆలీ, హైద్రాబాద్

మనసులో నిప్పు ఆ నిప్పు ఆయనను దహించివేసేంతగా రాజుకొంది. ఛీ...ఛీ... ఉన్నత ప్రమాణాలతో, పవిత్ర ఆశయాలతో విజ్ఞాన లోకానికే మణి దీపంగా వెలుగొందాల్సిన ఆ పదవిని, మసి బొగ్గు కన్నా హీనంగా దిగజార్చివేశాడు తాను. చివరకు మూర్తి విషయంలో మాత్రం సిగ్గుమాలిన తన ప్రవర్తన చేసిన అపచారం చిన్నదా? దానికి తన్ను శిక్షించే దెవరు? ఒక జీవిని హత్య చేస్తే దండన. ఒక విద్యార్థి పురోగమనాన్ని, భవిష్యత్తును కాలరాసినందుకు తనకు దండనయేదీ? ఒక ప్రొఫెసర్‌గా తన మేధస్సులో ఎంత నంగనాచి తనం పీఠం వేసుకొంది; ఎన్ని గారడీ మామిడిచెట్ల పథకాలు? ఎంత స్టుపిడిటీ! ఈ ఆలోచనలు ఇంత కాలం తననెందుకు నిలవేయలేదు? తన కల్మష జీవితాన్ని ఎందుకు కడిగి వేయలేదు? ఇప్పుడు మూర్తి వ్యక్తిత్వం, ఈ వాతావరణం తననెందుకు చక్ర బంధంలో ఇరికిస్తున్నది? పార్వతీశంగారి గుండెలు బరువెక్కినాయి. శ్వాసక్రియ గూడా భారంగా అనిపించింది. తల దిమ్మెక్కిపోయింది. అయినా "నిన్ను వదిలిపెట్టేది లేదు" అన్నట్లు గతం వెంటపడింది. ఆయన ఆలోచనలు గతం పొరల్ని చీల్చుకొని, వలయాలు వలయాలై ఒక కేంద్రం వద్ద కేంద్రీకృతమైనాయి. మూర్తి విషయంలో తన ప్రవర్తన ఎంత అమానుషం? ఎంత స్వార్థపూరితం? పార్వతీశంగారు తల పట్టుకొన్నారు.

తన డిపార్ట్‌మెంట్‌లో ఒక లెక్చరర్ పోస్టు కొత్తగా శాంక్షనైంది. ఆ ఉద్యోగం తన కూతురు "జ్యోతి"కే ఇప్పించేందుకు తనువేసిన పథకాలు! పద్దిపోట్లు, ఆ ఉద్యోగం కొరకు మూర్తి గూడా అప్లై చేశాడని తెలిసి సెలెక్షన్ కమిటీతో తను ఆడిన మంతనాలు. అసలు పి హెచ్ డి థీసిస్, జ్యోతి కన్నా నాలుగు నెలలు ముందే మూర్తి డిపార్ట్‌మెంట్‌లో సబ్మిట్ చేశాడు. ఇంటర్వ్యూకు ముందే డాక్టరేట్ వస్తే, ఆ ఉద్యోగాన్ని మూర్తి ఎక్కడ ఎగరేసుకుపోతాడోనని, అతని థీసిస్ పరిశీలనకై పంపబడిన ఇతర యూనివర్శిటీలకు గూడా తన పాపాన్ని పదిలంగా ప్రసారంచేస్తూ, తన చదరంగంలో పావులైన, ఆ యూనివర్శిటీ ప్రొఫెసర్లతో తనాడినమంతనాలు వేసిన పథకాలు. తన కూతురి 'థీసిస్' ప్రమాణ స్థాయికి ఎంతో దిగువనఉన్నా, మూర్తికన్నా ముందే ఆమెకు "డాక్టరేట్" ఇప్పించేందుకు తన హేయమైన ఎత్తుగడలు...ఒక వంచకునికీ, మోసగానికి తనకూ భేదమేముంది? ఈ చట్టాల ఉచ్చునుంచి తను తెలివిగా, నేర్పుగా తప్పుకొన్నా. భగవంతుని న్యాయస్థానంనుండి తను బయట పడగలడా?

తలలో డైనమెట్లు పేలుతున్నట్లుగా కంపించిపోయారు పార్వతీశంగారు మామూలుగా వీస్తున్న గాలికూడా హోరుహోరుమంటూ వైరిసంగీతంలా వినిపిస్తున్నదాయనకు. ఆ గది ఒక చెరసాలగా అందులో ఆజన్మఖైదీలా తను చిక్కుకుపోయినట్లు అనిపించసాగింది పార్వతీశంగారికి. 'యం.ఏ'లో తన కూతురు 'జ్యోతి'కి గోల్డ్ మెడల్ రావటానికి తను తొక్కిన అడ్డదారులు ఎన్ని? ఇక్కడా 'మూర్తి'కి అన్యాయమే చేశాడు తాను. నిజంగా బంగారు పతకం మూర్తికిరావాలి ఎవరి ప్రమేయం లేకుండానే. తన కూతురుకు ఇబ్బడి ముబ్బడిగా మార్కులు వేయించటంలో, మూర్తి మార్కులు తగ్గించటంలో తన ప్రలోభ ప్రవర్తన ఎంత జుగుప్సాకరం? ఎంత వంచన!? ఎంతకిరాతకం! స్వార్థం తన్నెంతగా ఆవహించింది? ఎంత నైతిక పతనావస్థకు దిగజార్చింది!? తనవివేకం, విజ్ఞానం, ఔదార్యత్వం, ఆదర్శం ఏ ఎడారుల్లోకి వెళ్ళిపోయినై? ఆ లెక్చరర్ ఉద్యోగం వచ్చినందుకు సంబరపడకపోగా, మూర్తికి అందకుండా చేశానని "ఇంతగా దిగజారిపోయావా నాన్నా" అన్న చూపుతో తన కూతురు తన గుండెల్ని కలచివేయలేదూ. ఇప్పుడు ఆకాశమంత ఎత్తులో మూర్తి, పాతాళంలాంటి అగాధంలో తాను, పార్వతీశంగారి శరీరంలో ఆద్యంతం



వణుకు. మనసు శకలాలు శకలాలై, తుంపరలు తుంపరలై...ఏదో దాహం, వైరిదాహ...తన వృత్తిని, జీవితాన్ని, ఆదర్శాన్ని త్రాగివేసినా తనివితీరని రాక్షసదాహం...ఈ దాహం తన్ను విడిచి పెట్టదు. పార్వతీశంగారు వణికిపోయారు. మంచంమీదినుండిలేచి, సోఫాలో కూర్చొని దిక్కు తోచనట్లు కిటికీలోగుండా కన్పించే మధుమూర్తి పరిశోధనా కేంద్రభవనాలను చూస్తుండిపోయారు. ఆయన మనస్సులో అశాంతి ఆవేదన ఇంకా పేరుకుపోతూ నేఉంది. వాటి తాలూకు భయంకర నీడలు ఆయన చూపును మసకమసకగా కుసినార గొడుతున్నాయి ఆ నీడల వికటాట్టహాసం అధిక మైంది. ఆయన కళ్ళముందు క్రమంగా పరుచుకు వస్తున్న చీకటి, కటికచీకటి. పార్వతీశంగారి ఆత్మలో పెనుగులాట. ఆయనకు ఆగదిలో పెనుభూతాలేవో ఆడుతున్నట్లుగా అనిపించి బావురుమన్నారు

ఆఫీసులో తన రూంలో కూర్చొని ఫైళ్ళను పరిశీలిస్తున్న మధుమూర్తికి వాటిమీద ఏకోశానా మనసు లగ్నంకావటంలేదు. ఫైళ్ళలోని అక్షరాలన్ని అలుక్కుపోయినట్లుగా కన్పించసాగాయి. అతని కళ్ళముందు మబ్బులాకమ్ముకొస్తున్న గతం, ఆ మబ్బుల్లో మెరుపుల్లా మెరిసిపోతున్న జ్యోతి ఉత్తరంలోని వాక్యాలు.

"ప్రియతమా...నా మధూ, నీవద్దకు నాన్న ఏమి యాచించటానికి వస్తున్నారో వ్రాశానుగదా. నాన్న ఏ విలువలూలేని దూడబిస్కంవంటి ఆశల ఆరాటంలో నేను పోగొట్టుకొన్నదేమిటో తెలిసొచ్చి గుండెలు కోసుకుపోతున్నాయి. ఇందులో నా మూర్ఖత్వం, అహంకారం, తొందరపాటులేదని తప్పుకోటం మళ్ళీ వంచనే అవుతుంది. జారి పోయిన కన్నీటిబొట్టు ఎగిరి కంటిగూటిని చేరలేదుకదా, నా కలలు విరిగి నామీదే పడటంతో వాటిక్రింద నేను కూరుకుపోయాను. నీకు బాహ్యమైన నాన్న స్వార్థానికి నా బ్రతుకు బందులైంది. ప్రియతమా ... ఏడుపొస్తున్నది. కలం కదిల్చే శక్తినిగూడా నరాలు ప్రసాదించటంలేదు. కాదు కాదు. నీకు వ్రాయాలి ఓపిక తెచ్చుకొంటాను ముద్దకట్టుకుపోయిన ఆనాటి తీపి అనుభూతుల మధ్య. నాచుట్టూ అగాధంలా ఆవరించిన చీకటి లోయలమధ్య నేనెంతగా తల్లడిల్లిపోతున్నానో ఎట్లా వ్రాయగలను ప్రియతమా. నీవు గుర్తొచ్చినప్పుడు, అసలు నిన్ను నేను మరిచిపోతేనేగా...ఆ చీకటంతా మాయమై ఏదో అనంతమైన వెలుగు ఆ వెలుగులో ఎంత కాంతి, ఎంత తృప్తి, ఎంత చేతన. నీవు దయతలిచి కన్పిస్తే నిన్ను కరుచుకొని, కరువుదీరా ఏడ్చి నీపాదాలను నా కన్నీటితో అభిషేకించాలనిఉంది ... ఎంత ఆశో చూడు నాకు...ఎంత పిచ్చో చూడు నాది, జాబిలి వెన్నెలలు, పన్నీటి జల్లులు కురిపించి, మనసును పరవశింపజేసే నీ కడకంటి చూపు నాకీజన్మలో అందుతుందా. ప్రియతమా, భగవంతుని వరానికి వరమైన నీ తోడును దూరంచేసుకొన్న నిర్భాగ్యురాలు...కాదు...నీ పిచ్చి.

జ్యోతి"

ఒక దీర్ఘ నిశ్వాసవిడిచి కుర్చీలో సర్దుకు కూర్చున్నాడు మధుమూర్తి. అతని గుండెల్లో ఏవో స్మృతుల స్పందన ఆ స్మృతుల స్పర్శ ఇంకా తన్నూ అంటిపెట్టుకొనేఉంది. నుదుటిమీది స్వేదబిందువుల్ని కర్చీఫ్‌తో అద్దుకొన్నాడు అతని మనోసీమలోకి ఉరికి ఉరికి వస్తున్న


కావాలి

ఒక వివాహ వేదిక ప్రకటన ఇలావుంది.

"ముప్పై సంవత్సరాల వయస్సున్న భూస్వామి యువకుడికి స్వంత ట్రాక్టర్ వున్న అందమైన యువతి కావాలి. ఇష్టపడేవారు ట్రాక్టర్ ఫొటోతో సంప్రదించండి"

-బి నారాయణరావు (రాయవరం)

జ్ఞాపకాలు అవ్వన్నీ ఒక్కచోటజేరి కుదురుగా కుదురుకొన్నాయి. ఆ కుదురులోనుండి...

"ఏమిటి మధూ లైబ్రరీలో నన్నొక్కదాన్నే విడిచి ముందే వచ్చేశావ్"

తమాషాగా ఆగ్రహించింది జ్యోతి.

మధుమూర్తి మాట్లాడలేదు.

"ఏమిటా మౌనం?"

తల ప్రక్కకుతిప్పి జ్యోతి కళ్లల్లోకి చూస్తూ అన్నాడు మధుమూర్తి

"ఇట్లా మనిద్దరం ప్రక్కప్రక్కన నడవటం నాకు ఇబ్బందిగాఉంది. భయంగానూఉంది"

జ్యోతి నవ్వింది. సెలయేరు తుళ్ళిపడ్డట్లు.

"అట్లా నవ్వుతావేం?" నలువైపులా చూస్తూ అన్నాడు మధుమూర్తి

"లాకపోతే ఏమిటి మధూ నాలుగేళ్ళనుండి కల్సి సన్నిహితంగాఉన్నాం. కలిసి చదివాం, ఒకే డిపార్ట్‌మెంట్‌లో కలిసి పరిశోధనచేశాం. పరిశోధనలో ఒకరికొకరం సహకరించుకొన్నాం. ఇంకా భయమేమిటమ్మా మధుమూర్తిగారికి" ముంగురులు సవరించుకొంటూ గోముగా అంది జ్యోతి.

మధుమూర్తికేదో చక్రబంధంలో బిగుసుకుపోతున్నట్లుగాఉంది. తనకు ఈ తిరుగుళ్ళు నచ్చవని బ్రతిమాలిచెప్పినా జ్యోతి వినదు. ఛాయలా తనను వెంటాడుతుంది. దీని ఫలితం తన భవిష్యత్తును ఏరీతిలో ఆటంకపరుస్తుందో అన్న ఆలోచనతో సతమతమయ్యాడు మధుమూర్తి. పైగా జ్యోతి నాన్నగారు తమ డిపార్ట్‌మెంట్‌లో ప్రొఫెసరేగాదు, అధిపతిగూడా, ప్రొఫెసర్ ఆగ్రహిస్తే...మధుమూర్తి నరాల్లోని రక్తం సలసల మండ.

"మధూ, ఏం నిర్ణయం తీసుకొన్నావ్?"

"ఏ విషయంలో?"

దోసు

మల్లిక్





## అబద్ధాలు

"ఏమిటీ! మీ అబ్బాయి ఈమధ్య తెగ అబద్ధాలు చెబుతున్నాడు!" అడిగారు మాష్టారు వెంకటప్పని

"ఈ మధ్య వాడిని కోర్టులో కూర్చోపెడుతున్నాలెండి..." అన్నాడు వెంకటప్పయ్య.

-ఎ. నాగమల్లేశ్వరరావు (మచిలీపట్నం)

"పెద్ద గొప్ప, ఎన్నిసార్లడిగించుకొంటావు? మన పెళ్ళి..." జ్యోతి కళ్ళల్లో తళుక్కుమన్న కాంతి

"ప్రస్తుతం ఏ ఆలోచనాలేదు"

తలెత్తి వెర్రిగా మధుమూర్తిని చూసింది జ్యోతి ఆ చూపుల్లో అసహనపు జీరలు.

"అసలు నువ్వాలోచించాల్సిందేమిటి మధూ ఈ విషయంలో?"

అహం దెబ్బతిన్నట్లుగా అడిగింది జ్యోతి.

"అదికాదు జ్యోతీ, నాకు ఏ సమస్యలూలేవనుకొంటే యెట్లా?" శాంతంగా అన్నాడు మధుమూర్తి.

"ఏమిటీ సమస్యలు?"

"నా జీవితాన్ని నేను చక్కదిద్దుకొనేముందు, నా మీదే ఆధారపడ్డ మరో రెండు జీవితాల భవిష్యత్తును చూడాల్సిన బాధ్యత నాకుంది"

"అంటే?"

"చెల్లెలి పెండ్లి చేయాలి. తమ్ముడి చదువుకు తోడ్పడాలి; ఈ రెండూ నెరవేర్చినతర్వాత..."

శివ మెత్తినట్లుగా ఉద్రేక పడింది జ్యోతి.

"ఆపు మధూ; నీ కోసం పడి చచ్చేదైతే, ఎన్నాళ్ళైనా, ఎన్నేళ్ళైనా వేచి ఉంటుందిలే అని కదూ నీ ధీమా; అహం; అసలీ తప్పు నీది కాదు. నాది; నా శరీరం, గుండె, మెదడు అన్నీ అన్నీ నీ రూపంతోనే నింపుకోటం, నన్ను నేనుగా నీకు అంకితం చేసుకోటం; ఆల్ రైట్ నీ బాధ్యతలకు నేను అడ్డురాను; నీ సమస్యల్లో తలదూర్చాలని ఆరాటపడను; బై" మెరుపుమెరిసినంత వేగంగా విసవిసా నడిచివెళ్ళింది జ్యోతి.

మధుమూర్తి కళ్ళముందు కుదురులన్నీ చెదిరిపోయాయి. గతంలోని దృశ్యాలన్నీ అదృశ్యం కాగా వర్తమానం అతన్ని తట్టిపిల్చింది. రెండో అంతస్తు తన గది కిటికీలో నుండి బయటకు చూశాడు పచ్చికపట్టులపై పొరాడుతున్న తీక్షత కోల్పోయిన సూర్యకిరణాలు దూరాన కాంపౌండ్ ఫెన్సింగ్‌కు అవలవైపున ఆకాశంలో, గుండెల్లో కలత రేగినట్లు ఒకదాన్నొకటి తరుముకుపోతున్న మబ్బులు; ఎండా వానల పంజా దెబ్బలు తినీతినీ ఆగ్రహంతో శిఖరాల విల్లు ఎక్కుపెట్టిన పర్వత పంక్తులు


మధుమూర్తిలో ఆలోచనలు పురులు విప్పుకొంటున్నాయి. మౌనం తనకు తానే పిండుకుపోతూ నాదంగా పల్లవించినట్టు మధు మూర్తిలోని ప్రతినరం స్వరాన్ని విప్పుకొనేందుకు సన్నద్ధమవుతున్నది. "జీవితమంటే కొండరాయిలా పడుండేది కాదు; ఎడారిలా ఏ అనుభూతికీ నోచుకోనిదీ కాదు; కారాదు; మెరుపు తీగెలా క్షణం మెరిసి పోయేదీకాదు; పోగూడదు. ఆశ్రయం కోసం అర్రులు చాస్తూ అర్థించిన పూలతీగెకు చేయి ఆసరాగా అందిస్తుంది చెట్టు; ఇక మనిషి బాధ్యత..." మధుమూర్తి మనసు తీరాలను ఒరుసుకొంటూ వస్తున్న భావతరంగాలు. అతనికి జీవితం ఎన్నో కోణాలతో, కళలతో అగుపించసాగింది. మధుమూర్తి సీటులోనుండి లేచాడు. తన క్వార్టర్ వైపుగా కదలిపోయాడు.

ప్రొఫెసర్ పార్వతీశంగారు ఏ ఆశతో, ఏమి ఫలితాన్నాశించి ఇక్కడి కొచ్చారోగాని, ఆయన హృదయంలో చెలరేగుతున్న అశాంతి కెరటాల హోరు ఆయన్ను ఊపిరిగూడా తీసికోనీయటం లేదు. రక్తం గూడా చల్లబడిపోతున్నట్లు డీలా పడిపోయారు ఏమైంది తనలో కొమ్ము విసిరిన ఉన్మాదం? విజయ స్తంభం నాటిన విజేత లాటి తన ఆనందం ఎటు కొట్టుకు పోయాయి?

ఆ వేదనతో కమిలిపోయింది పార్వతీశంగారి ముఖం. చివరకు మూర్తి, జ్యోతిల వివాహానికి కూడా తను అడ్డుపడ్డాడు. జ్యోతి తనతో వాదించింది. విలపించింది. విభేదించింది.

"జ్యోతీ ఆ మూర్తిని కట్టుకొని దరిద్రంలో పొర్లాడతావా? నీ చదువుకు, తెలివికి సరైన ప్రయోజనం ఫారిన్‌లోనే లభ్యమవుతుంది. నీ భవిష్యత్తు ఉజ్వలంగా వెలిగి పోతుంది; ఆలోచించు" వేదనతో, రోదనతో రెక్కలు విరిగిన పక్షిలా ముడుచుక్కూర్చొన్న జ్యోతి. తను ఆలోచించ గలిగాడా తన కూతురు గుండెల్లో మండే నిప్పును గూర్చి? నెవర్; తన వివేక ద్వారం మూసుకుపోయింది. ఆ ఫారిన్ అల్లుడి సంబంధం తన్నెంతో బులిపించింది. ఆ బులిపాటం ముందు తన కూతురి ఏడుపు తనకు ఒక లెక్కలోనిదా? వివాహం హంగామాగా జరిపించాడు. ఏమైంది? ఆకాశం విరిగి భూమిపై పడింది. సంవత్సరమైనా కాకముందే ఒక్కగా నొక్క కూతురు ఇంటికి తిరిగొచ్చింది ఒంటరిగా. ఫారిన్ అల్లుడు విమాన ప్రమాదంలో పంచ భూతాల్లో కల్సిపోయాడు. తన ఆశల జీబురు పొదల్లో అగ్ని శిఖలు. కూతురు మనసులో ఘోష; పెడ బొబ్బలు తాను పసిడి అందలాలనుకొన్నవన్నీ సమాధి దిబ్బలైనై. తననెవరో ఈడ్చుకు పోతున్నట్లు, తన చుట్టూ ఎవరో మృత్యు పంజరాన్ని సిద్ధ పరుస్తున్నట్లు అల్లాడిపోయారు పార్వతీశంగారు. ఊదుకుపోతున్న ఊపిరి...బొంగరంలా తిరుగుతున్న దేహం... స్తంభించి పోతున్న సమస్తం...

వాసన




-మల్లిక

ఈ దయనీయ అవస్థల మధ్య పార్వతీశంగారు

"సర్...(స్టు తీసుకొన్నారా? నిద్ర పట్టిందా?" రవి గొంతులో ఎంత మాధుర్యం. ఎంత ఆప్యాయత. "అపకారికి నుపకారము నెపమెన్నక చేయువాడు నేర్పరి సుమతీ" పద్యం మనసులో కొచ్చి పార్వతీశంగారి కళ్ళు చెమ్మగిల్లాయి పీక్కుపోయిన పార్వతీశంగారి ముఖం చూసి మధుమూర్తి చకితుడయ్యాడు.

"ఏం సర్ అట్లా ఉన్నారు?"

మౌనంగా మధుమూర్తిని చూస్తూ ఉండిపోయారు పార్వతీశంగారు. ఆయన చుట్టూ మహా నిశ్శబ్దం. క్షణాలను, చలనాలను మింగివేస్తున్న కఠోర సత్యాల తాలూకు కాటుక నీడలు. ఆయన హృదయం బరువెక్కింది. పొడారిపోయిన గొంతును పెకలించుకొంటూ అన్నారు పార్వతీశం గారు.

"వాలిపోతున్న వయసు కదా; ఏవో ఆలోచనలు వస్తుంటాయి"

"సర్; మీ కొక శుభవార్త"

ఏమిటన్నట్టు చూశారు పార్వతీశంగారు. ఆ కళ్ళల్లో జీవం లేదు.

"మీ అబ్బాయి మొన్నటి సెలెక్షన్స్‌లో ఫస్టు ర్యాంకులో ఉన్నాడు. ఒక వారం పది రోజుల్లో ఆర్డర్స్ వస్తాయి. నా శుభాకాంక్షలు. అతనికి తెల్పండి"

ఒక విచిత్రమైన స్థితిలో పార్వతీశంగారు ఇప్పుడాయనకు కొడుకు ఉద్యోగం నిమిత్తమై తను వచ్చిన పని గూర్చి గానీ, మరే ఇతర ఆశ, ఆరాటాల గూర్చి గాని ఏమీ లేదు.

"నీ రుణం ఎట్లా తీర్చుకోవాలో తెలియటం లేదు మూర్తీ" "ఇందులో నా రుణమేమున్నది సర్; మీ అబ్బాయి ప్రతిభ అంతటిది"

ఆఫీసులో, ఆ సాయంత్రం పార్వతీశంగారికి తన స్టాఫ్‌నంతా పరిచయంచేశాడు మధుమూర్తి మానవ జన్మ విలువలు అర్థమవుతున్న పార్వతీశం గారి ముఖంలో చోటు చేసుకొంటున్న కాంతి రేఖలు. కార్యాలయ కాంపౌండ్ దాటి ఈవలికి వస్తూ పార్వతీశంగారితో అన్నాడు మధుమూర్తి

"సర్...మీరు మరోలా భావించకపోతే నా దొక అభ్యర్థన" ఏమిటన్నట్లుగా చూశారు పార్వతీశం గారు.

"జ్యోతిని నేను వివాహం చేసుకొంటాను మీరనుమతిస్తే" మధుమూర్తి నిశ్చల స్వరంతో నిర్మలంగా అన్నాడు.

"జాలి చూపుతున్నావా మూర్తీ" అనంత నిశీధివంటి ఆయన చూపుల్లో నక్షత్రాల వెలుగు.

"కాదు సర్; ఒకరికొకరు తోడు నీడగా ఈ జీవితాన్ని వెలిగించుకొంటాం"

"అట్లాగే; తథాస్తు" ఆ సాయం సంధ్యలో, ఏ దేవతలో విహరించిన ఆనంద భూములుగా ఆ పరిసరాలు కన్పిస్తున్నాయి పార్వతీశంగారికి.



## కాఫీ

"ఏమయ్యా రైటూ! మనం బెంగాలీ సినిమా కాపీచేసి తెలుగులో లాగేశాంకదా. మరికన్నడవోళ్ళు మనమీద దావావేశారేంటి!" అడిగాడు నిర్మాత, నిరంజనం.

"మూలం కన్నడ సినిమా అయివుంటుంది. కన్నడలో ఆడపాత్రల్ని మగపాత్రలు చేసి బెంగాలీ వాళ్ళు తీశారు. మనం వాటిని స్త్రీ పాత్రలు చేసి తీశాం. అది డిటో కన్నడ సినిమా అయింది. అందుకే దావా వేశారు" అన్నాడు రచయిత రంగయ్య.

-పెందుర్తి ఎమ్.జి. (విజయవాడ)

బాహ్యంగా. అంతరంగా. జీవిత పరమార్థ ఔన్నత్యమేమిటో తెలిసినట్లుగా ఒక నిశ్చలమైన అనుభూతి ఆయనలో. శరీర స్పృహనుండి. మరేదో మాయ పొరనుండి బయటపడి. విశాల విశ్వంలోకి, దిగంబరాలలోకి వెళ్ళిపోతున్న ఆయన అంతర్దృష్టి.

"సర్; ఇందాక ఆఫీసునుండి ఫోన్ చేశాను. ఈ రాత్రి ట్రైన్‌కు మనకు రిజర్వేషన్ దొరుకుతుంది. నీతో నేనూ వస్తాను. నాకూ జ్యోతిని చూడాలనిపిస్తున్నది" సప్తస్వరాల ప్రశాంత సంగమానుభూతి మధుమూర్తి స్వరంలో.

"ఎంత సంతోషమైన వార్త చెప్పావ్ మూర్తీ; తిరుగు ప్రయాణంలో మీతోపాటు నేనూ వస్తాను. నాకు ఇక్కడే సెటిలవుదామని ఉంది"

"సర్"

"నీ సందేహం నాకర్థమైంది. వెళ్ళగానే ఆ ప్రొఫెసర్ పోస్టుకు రిజైన్ చేస్తాను నీకు అభ్యంతరం లేకపోతే ఈ ప్రశాంత వాతావరణంలో ఉండిపోతాను; ఇక్కడా విద్యార్థులున్నారుగా! ఏదో నాకు తెలిసినంత వాళ్ళకు బోధిస్తాను"

"అంతకన్నా నాకు అదృష్టమేముంటుంది సర్"

"దిగంబరమంతా వ్యాపించిపోతున్న మధుమూర్తి ఔన్నత్యం; ఔదార్యం; ఆ ఔదార్యపు పునీత జలాలలో క్షాళనమైపోయిన తనూ, తన గతం; పార్వతీశంగారి నయనాల్లో కొత్త తేజస్సు. ఆయన పాల భాగం పావనత్వానికి ప్రతీకంగా ఉంది. *

డిజైన్ —బ్నిం, శేషు

